# టీఎస్‌ఆర్టీసీ పరిరక్షణే ప్రభుత్వ ద్యేయం



మొదటి పేజీ తరువాయి...

టి.ఎస్.ఆర్టీసీ పరిరక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతోందన్నారు. ప్రజారవాణా ఆర్టీసీ తోనే సాధ్యం, ప్రగతి రథాలు ఆర్టీసీ తోనే సాధ్యం అని కేసీఆర్ గారు నమ్మి వారు కృషి చేస్తున్నారు అని మంత్రి పువ్వాడ తెలిపారు. కరోనా కాలంలో ఆర్టీసీ ఇబ్బందులను ఎదుర్కోందని, ఆ సమయంలో దాదాపు 1800 కోట్ల నుంచి 2 వేల కోట్ల వరకు ఆదాయం కోల్పోయిందని మంత్రి వివరించారు. ప్రస్తుతం రవాణా రంగంలో నెలకొన్న పోటీని తట్టుకుని ముందుకు వెళ్లడంలో తెలంగాణ ప్రభుత్వ సహాకారంతో యాజమాన్యం అనేక ప్రయత్నాలు చేస్తోందని ఆయన కితాబు ఇచ్చారు. ఎం.డి గా వి.సి.సజ్జనర్, సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ బాధ్యతలు చేపట్టిన తరువాత సంస్థను అభ్యున్నతి వైపుగా తీసుకెళ్లేందుకు పలు ఛాలెంజ్‌లను చేపట్టి వ్యూహాత్మక కార్యచరణతో ముందుకెళ్లూ ఆదాయం పెంపు కోసం తమ వంతు ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకుని ప్రజా రవాణా రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి పువ్వాడ సూచించారు. సీఎం కేసీఆర్ చొరవతో ఎలక్ట్రిక్ బస్సులు కూడా త్వరలో రాబోతున్నాయని, కొత్త బస్సులు రావడంతో మొత్తం 10వేల బస్సులతో నాటి రోజులు మళ్లీ పునరావృత్తం కాబోతుందన్నారు. ఆర్టీసీని వ్యాపార దృక్ఫథంతో చూడకుండా సేవా భావంగా చూడాలని వారు కోరారు. బస్సుల్లో ప్రయాణించి సంస్థను ఆదరించడానికి అందరూ తమవంతు కృషి చేయాలని, అప్పుడే సంస్థ పురోభివృద్ధి సాధించగలదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు టి.ఎస్.ఆర్టీసీ అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు కేటాయించి ఆదుకున్నారని గుర్తు చేశారు. పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సూచించినట్లుగా త్వరలోనే డబుల్ డెక్కర్ బస్సులో హైదరాబాద్ నగర ప్రయాణీకులకు అందుబాటులోకి రానున్నాయన్నారు. గడిచిన ఒకటిన్నర సంవత్సరాలుగా ఆర్టీసీ ప్రజలకు ఇతోధికంగా సేవలు అందించడమే కాకుండా, తమ పరిధిని కూడా విస్తరించుకుందని చెప్పారు. చరిత్ర లో కొత్తగా ఇన్ని బస్సులు ఎప్పుడూ ఒకే సారి అందుబాటులోకి రాలేదన్ని ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో సాధ్యం అయిందని మంత్రి అన్నారు. డీజిల్ బస్సులను ఎలక్ట్రికల్ బస్సులు గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ముందు రాజధాని నగరం హైదరాబాద్ లో ప్రవేశపెట్టి, త్వరితగతిన జిల్లాల్లో కూడా అందుబాటులోకి తీసుకొని వస్తాం అని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు.

**టి.ఎస్.ఆర్టీసీని ఆదరించండి**

**- సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎం.ఎల్.ఎ**

తెలంగాణ వచ్చినప్పటి నుంచి కొత్తగా 2,800 బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని, త్వరలో 710 బస్సులు రాబోతున్నాయని సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం తార్నాక ఆసుపత్రిని ఆధునిక హంగులతో తీర్చిదిద్ది ఆరోగ్య సదుపాయాలను మరింత మెరుగుపరచడం జరిగిందన్నారు.

**వృద్ధి వైపు దిశగా సంస్థ పయనం - ఎం.డి శ్రీ వి.సి.సజ్జనర్, ఐ.పి.ఎస్**

కోవిడ్ మహమ్మారి సమయంలో ఆర్టీసీ ఇబ్బందులు ఎదుర్కొని ప్రస్తుతం వృద్ధి వైపు సాగుతుందని చెబుతూ రానున్న కాలంలో మరో 560 బస్సులు, అందులో 10 డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి వస్తాయని స్ఫష్టం చేశారు. అశోక్ లేలాండ్, ఎం జి ఆటో మొబైల్స్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తదితర బ్యాంకులు ఆర్టీసీకి సహకరిస్తూ వస్తుయంటూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో రవాణా, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, సంస్థ చీఫ్ ఆపరేటింగ్ అధికారి డా.రవిందర్, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్దా ప్రకాశ్ తో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్, శ్రీ పురుషోత్తం, యాదగిరి, వెంకటేశ్వర్లు, చీఫ్ మేనేజర్ (ఎఫ్ అండ్‌ఎ) పుష్ప కుమారి, చీఫ్ పర్సనల్ మేనేజర్ కృష్ణకాంత్, సి.ఎం.ఇ రఘునాథ రావు, సి.టి.ఎం.(ఎం అండ్ సి) విజయ కుమార్, సి.టి.ఎం. జీవన్ ప్రసాద్, అశోక్ లేలాండ్ హెడ్ మోహన్ కె, ఎం.జి ఆటోమోటివ్స్ (బస్ అండ్ కోచ్) ఎం.డి శ్రీ అనిల్ ఎం కామత్, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు ఆధ్వర్యంలో**

# బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో పిండి ప్రోలు గ్రామం నుండి (20) కుటుంబాలు..బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామం పిండిప్రోలు గ్రామం నుండి (20) కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్సీ స్వయంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామం నుండి 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో కేసిఆర్ సహకారంతో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అదేవిధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్సీగా గెలుపొందిన తాను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతూ తన సొంత గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవకాశం కలిగించారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమాలు అందిస్తూ అందరిని ఆదుకుంటున్న ఏకైక నాయకుడు కేవలం కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ సంక్షేమ పాలనకు మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయానికి దోహద పడాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి ఎలాగైతే కేసీఆర్‌తో సాధ్యమైందో భవిష్యత్తులో దేశ భవిష్యత్తు సైతం కేసీఆర్‌తోనే మారబోతుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వివిధ కుటుంబాలకు వారు శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో చామకూరి నాగభూషణం, ఉపేందర్, వెంకటేష్, రవి, శంకర్, లింగస్వామి, జాన్ కుమార్, రమేష్, నాగార్జున, నాగమణి, ఉపేందర్, వెంకట్, ప్రవీణ్, నరసింహారావు, బాబు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బాషబోయిన వీరన్న, డిసిసిబి జిల్లా డైరెక్టర్ చావా వేణు, తిరుమలాయపాలెం పి ఏ సి యస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పోట్ల శ్రీను, పిండిప్రోలు గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, తిరుమలాయపాలెం సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దూదిమట్ల శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు అండగా టీయూడబ్ల్యూజే

## పేషెంట్ ను స్ట్రేచర్ పై ఐదు అంతస్థులకు చేర్చిన జర్నలిస్ట్ బృందం రూ.10 వేలు ఆర్ధిక సహాయం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మంలోని వైరా రోడ్డు ఇందిరానగర్ సమీపంలోని సీఎస్ఐ చర్చ్ వద్ద విధుల నిమిత్తం రఘునాథపాలెం మండలం వార్త విలేకరి పాశం వెంకటేశ్వర్లు తన స్కూటీ పై వస్తుండగా గుర్తు తెలియని ద్విచక్రవాహం వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది.తీవ్ర గాయాల పాలైన పాశం వెంకటేశ్వర్లు ను హుటాహుటిన ఖమ్మంలోని శ్రీరక్ష హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. విషయం తెలుసుకున్న టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్,143) యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, నగర కమిటీ ల బాద్యులు హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించి చికిత్సకు సంబంధించిన వివరాలను సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పాశం వెంకటేశ్వర్లు కు తొంటి భాగంలో సర్జరీ చేయాల్సి ఉందని డాక్టర్లు తెలిపారు. యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు లు మానవత్వ దృక్ఫథంతో ఆలోచించి చికిత్స నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10 వేలు ఇచ్చి ఔదార్యం చాటుకున్నారు. ఖమ్మం లోని శ్రీరక్ష హాస్పిటల్ లో పాశం వెంకటేశ్వర్లు కు సర్జరీ ముగిసింది.డాక్టర్లు వెంకటేశ్వర్లు ను ఇంటికి తీసుకెళ్లొచ్చని సూచించారు.45 రోజులు బెడ్ పై పడుకునే ఉండాలని డాక్టర్లు తెలిపారు.పేషెంట్ ను తీసుకెళ్లే సమయంలో పలు జాగ్రత్తలు కూడా రోగి బంధువులకు చెప్పారు.పేషెంట్ ను వీల్ చైర్ లో కూర్చో పెట్టకుండా,స్ట్రేచ్చర్ లో పడుకో పెట్టుకునే ఇంటికి తీసుకెళ్లాలి.ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించిన సర్జరీ ఫేలయ్యే అవకాశం ఉందని చెప్పారు. దింతో జర్నలిస్టు కుటుంబ సభ్యులు నిస్సహాయ స్థితిలో పడ్డారు.

**భుజస్కంధాలపై మోసిన జర్నలిస్టులు**

పాశం వెంకటేశ్వర్లు నివాసం ఉండేది బైపాస్ రోడ్డు లోని చందమామ అపార్ట్ మెంట్ లోని 5 వ అంతస్థు లో.పాశం వెంకటేశ్వర్లు,అతని కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.స్ట్రేచ్చర్ పైన 5 అంతస్థులు ఎలా తీసుకెళ్లాలని ఆందోళన చెందారు.లిఫ్ట్ లో తీసుకెల్దామంటే స్ట్రేచ్చర్ ఏమాత్రం సరిపోదు.అపార్ట్ మెంట్ మెట్లపై మోసుకెల్దామంటే నా అనే వాళ్ళు లేకుండా అయ్యిందేనని సందిగ్ధంలో పడి కుటుంబ సభ్యులకు కంటతడి ఒక్కటే మిగిలింది. అప్పుడు యూనియన్ జిల్లా అధ్యక్షులు,దృఢ సంకల్పం ఉన్న వ్యక్తి యూనియన్ సభ్యులు తన కుటుంబ సభ్యులుగా భావించే నైజం కలిగిన మానవతావాది ఆకుతోట ఆదినారాయణ ముందడుగు వేసి,పాశం వెంకటేశ్వర్లు ను 5 వ అంతస్థులోకి చేర్చే బాధ్యతను తన భుజస్కందల పై వేసుకుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) నాయకులు ఉత్కంఠం శ్రీను,మీడియా సెల్ ఇంచార్జ్ పెరబోయిన తిరుపతిరావు, ఖమ్మం నగర టెంజూ అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, జిల్లా నాయకులు బిక్కి గోపి,రామకృష్ణ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

